# ఘనంగా హరే రామ నామ జపయజ్ఞం

**మర్కుక్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** దైవ నామ స్మరణతోనే ముక్తి లభిస్తుందని గ్రామ పురోహితులు అప్పాల మాధవశర్మ అన్నారు. శనివారం మండలకేంద్రం మర్కుక్‌లోని శ్రీ రంగనాయకస్వామి దేవాలయంలో శ్రీ రుక్మిణి పాండురంగస్వామి ఆశ్రమం వారి ఆధ్వర్యంలో శతకోటి హరే రామ నామ జప యజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో ఉదయం నుండి సాయంత్రం వరకు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ దైవ నామ స్మరణంతోనే మానవ జన్మకు సార్థకథ చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగివుండాలని, హరే రామ నామ జప యజ్ఞంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి దేవదేవతల కరుణకటాక్షాలు లభిస్తాయని, భజన చేయడంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు బాపురెడ్డి, మర్కుక్ రెడ్డి సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు శేఖర్‌గుప్త, భక్తులు పాల్గొన్నారు.




# నర్సంపల్లి తాండకు మూడు కోట్ల ప్రభుత్వ నిధులు

## ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు

### జడ్పీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీపీ చిందం సబిత

**నార్సింగి, ఆగస్టు 12, ప్రభాతవార్త :** నార్సింగి మండల పరిధిలోని నర్సంపల్లి తాండాతో పాటు చుట్టు పక్కల తాండా రోడ్లకు మూడు కోట్ల పైచిలుకు ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు జడ్పీటీసీ బాణా పురం కృష్ణారెడ్డి తెలిపారు. నర్సంపల్లి జడ్పీ రోడ్డునుండి వయా పెద్ద తాండా, జేమ్లా తండా 1.2 కిలోమీటర్ల వరకు రూ.90 లక్షలు, నర్సపల్లి జడ్పీరోడ్డునుండి వయా చిన్నతండా, కాస్లాపూర్ వరకు 2.5 కిలోమీటర్ల వరకు రూ. రెండు కోట్ల 12 లక్షల ప్రభుత్వ నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఇట్టి నిధులు మంజూరు చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, మంత్రి హరీష్‌రావులకు ఆయనతో పాటు స్థానికి ఎంపీపీ చిందం సబితలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షుడు బాబు, తాండా అధ్యక్షుడు భాషా నాయక్, పెద్దతాండా సర్పంచ్ చత్రియ నాయక్, సొసైటీ డైరెక్ట ర్ బిక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



వికలాంగుల సదస్సులో మాట్లాడుతున్న భాస్కర్

## వికలాంగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లతో పాటు ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** వికలాంగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లతో పాటు ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా గౌరవాధ్యక్షులు జి.భాస్కర్ కోరారు. జిల్లా కేంద్రంలో శనివారం వికలాంగుల సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం 43 లక్షల మంది వికలాంగులు ఉన్నారని వీరిలో 5 లక్షల మందికి మాత్రమే పింఛన్లు వస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనాభాలో 12 శాతం వికలాంగులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూంలలో 5 శాతం వికలాంగులకు ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ ఎక్కడ అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లల్లో వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలన్నారు. వికలాంగులకు సహాయం ఉపాధి కోసం రూ. 5లక్షల అర్థిక సహాయం అందించాలన్నారు. గృహాలక్ష్మిలో వికలాంగులకు 5 శాతం కేటాయిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబరు 33ను పటిష్టంగా అమలు చేయా లన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాంపులు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. 40 శాతం వైకల్యం కలిగిన వికలాంగులందరికీ పింఛన్లు, బస్సు పాసులు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సాజిద్, బాలరాజు, కనకవ్వ, రమేష్, యాదయ్య, పోచవ్వ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేసిన అధికారులు



మైసమ్మవాగుతాండలో పోల్‌లను ఏర్పాటు చేసిన దృశ్యం

**వార్త ప్రభావం**

**అక్కన్నపేట, ఆగస్టు12, ప్రభాతవార్త :** ఆగస్టు 7న సోమవారం ప్రభాతవార్తలో ప్రచురతమైన కథనానికి స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు ఎట్టకేటకు స్పందించి కర్రలు పాతిన స్థానంలో పోల్‌లు పాతి జౌరా అన్పించు కున్నారు. అక్కన్నపేట మండల పరిధిలోని మైసమ్మవాగుతండ పరిధిలోని బోదర వాగు తండకు వెళ్ళే రహ దారిలో కర్రలు పాతి అక్కడి రైతాంగానికి ఇబ్బందులకు గురి చేసిన విషయాన్ని ప్రబాతవార్త వెలుగులోకి తెచ్చింది. ఇందుకు స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు శాశ్వత పరిష్కారంగా పోల్స్‌ను వేసి రైతుల ఇక్కట్లను తొలగించారు.

## అన్నపై తమ్ముడు పెట్రోల్‌తో దాడి

**కొల్చారం, ఆగస్టు12 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో ఆస్తి విషయంలో అన్నదమ్ములకు గొడవ కావడంతో అన్నపై తమ్ముడు పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటన శనివారం తెల్లవారుజామున కొల్చారం మండలం అప్పాజిపల్లిలో జరిగింది. కొల్చారం గ్రామానికి చెందిన తిమ్మక్కపల్లి శంకరయ్యకు ముగ్గురు కుమారులు ప్రవీణ్, ప్రశాంత్, అశోక్‌లు ఉన్నారు. ప్రశాంత్‌ను గ్రామంలోని చింతల రాములు ఇంటికి ఇల్లరికం పంపారు. ఇల్లరికం వెళ్లిన ప్రశాంత్ గత కొన్ని రోజులుగా ఆస్తి విషయంలో తన అన్న ప్రవీణ్, తమ్ముడు అశోక్‌లతో గొడవ పడుతున్నాడు. తనకు ఆస్తిలో వాటా కావాలని తరచూ గొడవలు జరుగుతున్నాయి. శంకరయ్య భార్య లక్ష్మీ ముగ్గురు కుమారులు ఆస్తిలో వాటా పంచుకోవాలని తెలిపింది. వాటా ఇవ్వకపోతే అన్న ప్రవీణ్‌ను చంపుతానని చెప్పడంతో తల్లి మాటలు విని ప్రశాంత్ అందరూ నిద్రించిన తరువాత పెట్రోల్ తీసుకువచ్చి ప్రవీణ్‌పై పోసి తగలబెట్టాడు. దీంతో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గ్రామస్థులు ప్రవీణ్‌ను మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. 90 శాతం కాలిన గాయాలతో ప్రవీణ్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్‌ఐ మమమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా సిద్దిపేటలో రాస్తారోకో

**సిద్దిపేట రూరల్, అగస్టు 12, ప్రభాతవార్త:**
బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా సిద్దిపేటే నియోజకవర్గం ఇంచార్జి బక్రిచెప్యాలఅశోక్ అధ్వర్యంలో శనివారం జిల్లా కేం ద్రంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి యాదగిరి, జిల్లా కోశాధికారి రోమాల బాబులు మాట్లాడుతూ 1250 మంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రాచరిక వ్యవస్థ కొనసాగుతుందన్నారు. నీళ్లు, నిధులు, నియమాకల కోసం ఏర్పడ తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలన విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు బహుజన సమాజ్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉమేష్, బాబు, బాను, మహేష్, హరికిరణ్, శంకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

# బిఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం!

## అభివృద్ధి సంక్షేమ పథకాలే అండ

## మంత్రి తన్నీరు హరీష్‌రావు ధీమా

**జోగిపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని, ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో దూరదృష్టితో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గాన్నికూడా విస్మరించకుండా ప్రతీఒక్కరికీ రాష్ట్రంలో అన్నిరకాల సంక్షేమ ఫలాలు అందేవిధంగా బృహత్తరమైన పథకాలు అమలు చేస్తున్నారని, ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో కేసిఆర్ హయాంలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించి అధికాకారం చేపట్టడం ఖాయమని రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు అందోలులోని ప్రైవేటు ఫంక్షన్‌హాలులో బిసి బంధు కింద లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాన్ని తీసుకున్నా లబ్దిదారుల నుంచి కమీషన్లు తీసుకుంటే తప్ప అవి లభించేవి కావని, కానీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ అలాంటి మధ్య దళారీలకు ఎలాంటి అవకాశాలు ఇవ్వకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోనే డబ్బులు జమయ్యేవిధంగా పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఇరవై నాలుగు గంటలు రైతాంగానికి ఉచిత కరెంటు సరఫరా చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం మూడు గంటలు ఇస్తే చాలని పేర్కొనటం హాస్యాస్పదమని విమర్శించారు. మూడు గంటల్లో పంటలకు నీళ్లు పారతాయా అన్ని




బిసి బంధు చెక్కులను అందజేస్తున్న మంత్రి హరీష్‌రావు

ఆయన ప్రశ్నించారు. సింగూరు ప్రాజెక్టు నిర్మించి ఇన్నేండ్లు గడుస్తున్నా, ఇప్పటికీ ఆ ప్రాజెక్టులో ఇండ్లు కోల్పోయినవారికి ఇప్పటికీ ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, కానీ తాము 123 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు అందచేస్తున్నామని అన్నారు. కేవలం వీరికేకాకుండా ఇండ్లు లేనివారికి నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన నిరుపేదలకు ఇండ్ల స్థలాలుకూడా ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా వీరంతా ఈ స్థలాల్లో ఇండ్లు కట్టుకునేందుకగా గృహలక్ష్మీ పథకం కింద రూ.3లక్షలు కూడా అందచేస్తామని తెలిపారు. గతంలో సింగూరు ప్రాజెక్టును జంటనగరాల తాగునీటిసమే ఉపయోగించారని, కానీ తమ ప్రభుత్వం సింగూరు ప్రాజెక్టు ఇక్కడి ప్రజానీకానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో పనిచేసి ఇప్పుడు ఇక్కడి రైతాంగం సేద్యానికి మరియు తాగునీకి సింగూరు నీరు అందచేస్తున్నారని అన్నారు. ఇలా ప్రజాసంక్షేమ పథాకాలు అమలుచేస్తున్న తమ ప్రభుత్వానికి ప్రజల నుంచి పూర్తి మద్ధతు లభిస్తుందని, దీనిని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు కళ్లబొల్లి మాటలు చెబుతున్నాయని, అయినా వాటిని నమ్మే పరిస్తితుల్లో ఇక్కడి ప్రజలు లేరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న పక్క రాష్ట్రమైన కర్ణాటకలోనే మనలాంటి పథకాలు లేవన్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మరి నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ, అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న బిఆర్ఎస్‌కు ఓటు వేస్తారా లేదా కుటిల బుద్ధితో ప్రజలను మభ్యపెట్టి పైరవీలకు ఆస్కారమిచ్చే పార్టీలకు ఓటు వేస్తారా అనే విషయమై ప్రజలు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. అనంతరం బిసి బంధు చెక్కులు, ఇండ్ల పట్టాలు, పంట నష్టపరిహారం చెక్కులు ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్, జిల్లా పరిషత్ చైర్మెన్ మంజుశ్రీ, పార్లమెంట్ సభ్యులు బి.బి.పాటిల్, ఎమ్మెల్సీ ఫారుక్‌హుసేన్, టిఎస్‌టిపిసి చైర్మెన మఠం బిక్షపతి, జిల్లా కలెక్టర్ శరత్, అందోలు ఉపతహాశీల్దారు మధుకర్‌రెడ్డిలతోపాటు నియోజకవర్గం పరిధిలోని ఎంపిపిలు, జడ్పీటిసిలు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు తదితులు పాల్గొన్నారు.

# సిద్దిపేట కాంగ్రెస్ టికెట్ రేసులో దరిపల్లి



## కార్మిక, బీసీ నాయకునిగా గుర్తింపు - రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో టికెట్ వస్తుందని జోరుగా ప్రచారం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉద్యమాల ఖిల్లా, తెలంగాణ గడ్డ సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ రాజకీయం రసవత్తరంగా సాగుతంది. కార్మిక సంఘం, బీసీ నాయకునిగా గుర్తింపు పొందిన టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం ఈ సారి టికెట్‌ను దక్కించుకొని బరిలోకి దిగడానికి సిద్దమమవుతున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా, కార్మిక సంఘం, బీసీ నాయకునిగా గుర్తింపు ఉన్న దరిపల్లి చంద్రం వైపు టిపిసిసి మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. 2018 ముందస్తు ఎన్నికల్లో టికెట్ దక్కినట్లే దక్కి పొత్తులో భాగంగా చేజారిపోయింది. దీంతో ఈ సారి జరిగే సాధారణ ఎన్నికల్లో ఎలాగైనా టికెట్ దక్కించుకొని బరిలోకి దిగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తుంది. కార్మిక సంఘం నాయకుడిగా తనకు ఉన్న వ్యక్తిగత ఈమేజ్‌కి తోడు బీసీ కార్డు ఉన్న దరిపల్లి చ ంద్రం ఈ సారి సిద్దిపేట నియోజకవర్గం నుంచి పార్టీ అధిష్టానం అశీస్సులతో బరిలోకి దిగడానికి సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం టిపిసిసి కార్యవర్గ సభ్యులుగా ఉన్న దరిపల్లి చంద్రం ఇప్పటికే టికెట్‌ను దక్కించుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసి ముందుకు సాగుతున్నట్లు సమాచారం. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలకు అయన ఎల్లావేళాల అందుబాటులో ఉండడంతో పాటు పార్టీ అధిష్టానం అదేశించే ప్రతి కార యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వం అనసరి స్తున్న ప్రజావ్యతిరేక విధానాలను పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తాన్నారు.

**రేవంత్‌రెడ్డి వెంటే దరిపల్లి**

దశాబ్ద కాలంగా పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి వెన్నంటే దరిపల్లి చంద్రం నడుస్తువస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తొలుగ కాంగ్రెస్ పార్టీ టికెట్ దరిపల్లి చంద్రం పేరు ప్రముఖగా తెరపైకి వచ్చింది. హైదారాబాద్‌లో జరిగిన కార్మికల బహిరంగ సభలో అప్పటీ టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి సైత ం సిద్దిపేట టికెట్ చంద్రంకే అని ప్రకటించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్, టిజెసి పొత్తులో భాగంగా టికెట్ వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది. ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కార్మిక నాయకునిగా, బీసీ కార్డు ఉన్న, అ పార్టీ సీనియర్ నాయకులు చ ంద్రం కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను దక్కించుకొని బరిలోకి దిగడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. పార్టీ అధిష్టానం సైతం చంద్రం వైపే మొగ్గు చూపుతున్నట్లు అ పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారు. దరిపల్లి చంద్రంకు టికెట్ కేటాయి స్తే ఈ సారి అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా సాగే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు.

# యువకుడిపై కానిస్టేబుల్ ఓవరాక్షన్

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన యువకుడు

**చేర్యాల, ఆగస్టు 12, ప్రభాతవార్త :** టి తాగుతున్న యువకుడిపై ఆకార ణంగా కానిస్టేబుల్ పిడిగుద్దులు గుద్ధిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. చేర్యాల పట్టణానికి చెందిన బుట్టి నవీన్ కార్ డ్రైవర్‌గా పని చేస్తుంటాడని, వృత్తిలో భాగంగా శుక్రవారం రాత్రి సుమారు 11.50 ని:లకు పట్టణంలోని చుంచనకోట క్రాసింగ్ వద్ద టి తాగుతున్న క్రమం లో పోలీసు వాహనంలో వచ్చిన కానిస్టేబుల్ గోవర్ధన్ తనపై దాడి చేశా డని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇక్కడ ఎందుకు ఉన్నావని కానిస్టేబుల్ ప్రశ్నించడంతో నవీన్ సమాధానం చెప్పెంతలోనే తనపై కానిస్టేబుల్ గోవర్ధన్ పిడిగుద్దుల వర్షం కురుపించడాని తెలిపాడు. డ్రైవింగ్ నిమి త్తంలో భాగంగా అక్కడ ఉన్నాననే సమాధానం చెప్పెలోపే నాపై దాడికి పాల్పడ్డాడని తెలిపారు. తనపై చర్యలు తీసుకోవాలని చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి




ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

**మెదక్ మున్సిపాలటీ, ఆగస్టు12 ప్రభాతవార్త:**
కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రావు, టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డిలు డిమాండ్ చేశారు. యూఎస్‌పీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుండి ఐఆర్ ప్రకటించి నిర్దిష్ట కాల పరిమితితో పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 317 జీవో బాధితులను సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, టీచర్ల పదోన్నతులు, బదిలీలు, నియామకాలు చేపట్టాలన్నారు. అన్ని పాఠశాలలకు మన ఊరు మన బడి వర్తింపజేసి సత్వరమే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి నెల వేతనాలు ఒకటో తారీఖునే ఇవ్వాలని, మెడికల్, సరెండర్ వంటి ఆర్థిక బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యాన్ని నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పద్మారావు, టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధ ర్‌రెడ్డి, యూఎస్‌పీసీ నాయకులు భీమ్లా నాయక్, రవీందర్‌రెడ్డి, పిండి నాగరాజు, సురేందర్, నాగుల్, మీరా, శేఖర్, యాదగిరి, గోపాల్, రాజయ్య, దేవీసింగ్, హీరాలాల్, శ్రీనివాస్‌రెడ్డి, కొమ్మ శ్రీనివాస్, శీతల్‌సింగ్, శేఖర్, ప్రేమ్‌కుమార్, బాల పోచయ్య, నరసింహారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి భిన్నంగా పని చేస్తే ఓటమి తప్పదు..!

## నర్సాపూర్ ఎమ్మెల్యేగా గాలి అనిల్‌కుమార్ గెలుపు ఖాయం

## ఆవుల రాజిరెడ్డి ఒంటెద్దు పోకడలు మానితేనే భవిష్యత్తు

## మండల సీనియర్ నాయకులు బెంది రమేష్ వెల్లడి

**కౌడిపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ అధిష్ఠానంలో రాహుల్ ఉత్తేజంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బడుగు, బలహీ నులకు, బిసి వర్గీలయుతో పాటు యువ నాయకులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించి, అసెంబ్లీలో ఈ సారి యువతకు అధిక సంఖ్యలో పోటీలో పాల్గొనటానికి పరోక్షంగా తన వంతు సహాయ సహకారాలు అందించబోతున్నట్లు కౌడిపల్లి మండల సీనియర్ నాయకులు బెంది రమేష్ గౌడు పేర్కొన్నారు. శనివారం నాడు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోకి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వ చ్చి తీరుతుందని కాంగ్రెస్ వర్గీయులకు, అటూ బిఆర్ఎస్, ఇటూ బిజేపి వర్గీయుల గుండెలో గుబులు కల్గుతుందనట్లు ఎలాంటి సందేహం లేదని ఆయన జోశ్యం చెప్పారు. నర్సాపూర్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థిగా టిపిసిసి ఉపాధ్యక్షులు, మెదక్ ఎంపి ఇంచార్జి గాలి అనిల్ కుమార్‌కు టికెట్ ఖరారు కానున్నట్లు అధిష్ఠానం నుండి సానుకూల సంకేతాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. కాగా నర్సాపూర్ అసెంబ్లీకి తనకు కూడ అధిష్టానం టికెట్ ఇవ్వబోతున్నట్లు భ్రమలో ఉండి టిపి సిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఒంటెద్దు పోవడ లకు పోతున్నడని ఆయన ఆరోపించారు. పైగా తాను చేసే సమాజిక సేవ దృక్పదం పనులు బాగున్న ఒక్కరిద్దరు కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే సమాచారం అందించి, ఆ గ్రామంలో సేవ కార్యక్రమాలు చేసుకుంటూ పత్రికలకు వార్త ప్రచురణ కరపత్రాలను అందించుకుంటున్నట్లు ఆయన వాపోయారు. పైగా కార్యకర్తలతో చర్చించి అందరి సమతంతో అందిరికి అందుబాటులో ఉండే మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడిని నియమంచడంలో నియమాలు తుంగలో తుక్కి పైసలు ఇచ్చి, తనకు అనుకూలంగా ఉన్న పట్లోరి శ్రీనివాస్ రావుని నియమించుకోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కొంత మంది తనవైపు ఉన్నందున టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సామాన్య కార్యకర్తలకు ఏలాంటి సమా చారం ఇవ్వకుండా ఆయా గ్రామాలకు వచ్చి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహాయాలు అందజేసిన ఆయ న భవిష్యత్తు శూన్యం కాకపోదు అని అన్నారు. నియోజక వర్గంలో అందరికి అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చడంలో ముందుండి కార్యకర్తలకు మనోధైర్యం కల్పిం చడమే కాకుండా పార్టీ పటిష్ఠతకు విశేష కృషి చేస్తున్న రెడ్డిపల్లి ఆంజనేయులుకు ఒకవేళ అధిష్టానం నర్సాపూర్ ఎమ్మెల్యే టికెటు ఖరారు చేసిన, మండల కాంగ్రెస్ కార్య కర్తలు సమిష్టిగా ఉండి గెలిపించుకోవడానికి కృషి చేస్తామ ని ఆయన హామి ఇచ్చారు. ఇప్పటికి వరకు నర్సాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే టికెట్‌పై స్పష్టత ఇవ్వలేనందున ఎవరు కూడ టికెట్ ఖరారు జరిగినట్లు కార్యకర్తలకు తప్పు డు సమాచారాలు చేరవేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యేగా గాలి అనిల్ కుమార్‌కు టికెటు వస్తే తప్పకుండా ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకు తీరు తామని ఆయన ధీమ వ్యక్తం చేశారు. కా ంగ్రెస్ అధి ష్టానం కు భిన్నంగా తమకే ఎమ్మెల్యే టికెట్ వస్తుందని కార్య కర్తలకు తప్పుడు సంకేతాలను పంపి చెడదారిపట్టిం చవ ద్దని అలాంటి వారికి ఆదిష్టానంను టికెట్ ఖరారు చేయడం ఏమో కాని.. ఓటమి మాత్రం తప్పదని ఆయన మారో సారి నియోజక వర్గ సినియర్ నాయకులకు పరోక్షంగా తన సందేశం చేరవేస్తున్నట్లు ఆయన తెలిపారు. నర్సాపూర్‌లో పనిచేసే ప్రతి కాంగ్రెస్ సినియర్ నాయ కులు అందరితో కలిసి పని చేయాలని లేని పక్షంలో వార భవిష్యత్తు శూన్యం చేయడానికి పార్టీలోనే వారు ఉంటారని ఆయన మరోసారి సినియర్ నాయకులకు తన సందేశం తెలయ పర్చినారు. ఏది ఏమైనా నర్సాపూర్ అసెంబ్లీ ఎమ్మెల్యే టికెట్ కాంగ్రెస్ పార్టీ నుండి ఏవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

# మంజీరాలో మునిగి పశువుల కాపరి మృతి

## కొడుపాకలో ఘటన

**పాపన్నపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
మంజీరా నదిలో మునిగి పశువుల కాపరి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాకలో శనివారం వెలుగు చూసింది. ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కొడుపాక గ్రామానికి చెందిన జుట్టు భూమేష్ (16) పశువుల మేత కోసం పశువులను తోలుకుని వెళ్లి చీకటి పడినా ఇంటికి రాకపోవడంతో మృతుడి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు ఈ నెల 10వ తారీఖున కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తుండగా శనివారం మంజీరా నదిలో శవం తేలియాడుతున్న దృశ్యాన్ని చూసిన ప్రజలు విషయాన్ని పోలీసు ఠాణాకు చేరవేశారు. సంఘ టన స్థలానికి చేరుకుని మంజీరా నుంచి శవాన్ని వెలికి తీసి పరిశీలించగా యువకుడు భూమేష్‌దిగా గుర్తించామన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి వివరించారు.

# సామాన్య దళిత కుటుంబాలకు దక్కని దళిత బంధు

## గులాబీ లీడర్లకు, కార్యకర్తలకే దళితబంధు పరిమితం : శ్రీనివాస్‌గౌడ్

**అమీన్‌పూర్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** సామాన్య దళిత కుటుంబాలకు దళిత బంధు దక్కడం లేదని, గులాబీ నాయకులకు, కార్యకర్తలకు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మున్సిపాలిటి ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలి కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన దళితులకు మాత్రమే దళితబంధు పథకానికి ఎంపీక చేయడం సరైంది కాదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్క కుటుంబానికి దళిత బంధు ఆర్థిక సహాయం అందించేవరకు కాంగ్రెస్ ఆందోళన కార్యక్రమాలను చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లోకి అడుగుపెట్టలేని పరిస్థితి లేదని, ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల వెన్నంటే ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్స్ శ్రీకాంత్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్ సుధాకర్‌గౌడ్, వడ్డె కృష్ణ, నర్సింగ్‌రావు, అశోక్ ముదిరాజ్, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, కౌన్సిలర్స్ లావణ్య, శశిధర్‌రెడ్డి, సునీత, మున్నా, ట్రెజరర్




రాస్తారోకో నిర్వహిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, నాయకులు

సుధాకర్‌యాదవ్, జనరల్ సెక్రటరీలు ఎండి సలీం, కుమారి మహేష్, రమేష్ యాదవ్, సంగారెడ్డి జిల్లా మైనార్టీ చైర్మన్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ప్రవీణ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ నరేష్ యాదవ్, నాయకులు రవీందర్, ప్రకాష్, ఉమాశంకర్, సత్యనారాయణ, మల్లేష్‌గౌడ్, లక్ష్మణ్, విజయ్, మహేష్‌గౌడ్, సతీష్, ఎల్లయ్య, గోపాల్‌రెడ్డి, మల్లేష్, మైపాల్‌రెడ్డి, బిక్షపతి, ఈశ్వర్‌రెడ్డి, శ్యామ్‌రావు, ప్రభాకర్, వెంకటేష్, బెంజ్మాన్, సిద్దు రాములు, పట్టణ అధ్యక్షులు, గ్రామాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కె.ఎస్.జీ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



నియామకం పత్రాన్ని అందిసుస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం

**మిరుదొడ్డి, అగస్టు 12, ప్రభాతవార్త :** దేశంలో, రాష్ట్రంలో పేదలకు పక్కా ఇండ్లు కట్టించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. శనివారం మండల పరిధిలోని అందెలో కాంగ్రెస్ గ్రామ నూతన కార్యవర్గాన్ని ఏక్రగీవంగా ఎన్ను కున్నారు. గ్రామ అధ్యక్షులుగా మాదరబోయిన గణేష్, ఉపాధ్యక్షులుగా బాలకిషన్‌లను నియమించి నియామకం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 9 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరుగుతుందన్నారు. గూడు లేని నిరుపేదలకు గూడు నిర్మించి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బిఆర్ఎస్ సర్కారు చేస్తున్న మోసపు పనులను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నిఖిల్, నర్సింలు, గోపాల్‌రెడ్డి, హరికృష్ణరెడ్డి, బన్నీ, మహేష్, అంజి, లక్ష్మీనారాయణ, అంజాగౌడ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

**నర్సాపూర్, అగస్టు 12.ప్రభాతవార్త:.**

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని మూసాపేట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం మూసాపేట్ గ్రామానికి చెందిన కాసాల ప్రియాంక (26) శుక్రవారం తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు ప్రియాంక భర్త అనిల్‌కుమార్ నా బార్య ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందిందని తెలిపారన్నారు. కాగా జీడిమెట్ల శ్రీనివాస్‌నగర్ కు చెందిన నీలమ్మ భర్త మల్లేషం ల కూతురు ను నర్సాపూర్ మండలం మూసాపేట గ్రామానికి చెందిన కాసాల అనిల్‌కుమార్ కు ఇచ్చి 4 సంవత్సరాల క్రితం వివాహం చేశారని తెలిపారు. ఈసందర్బంగా కొన్ని రోజులు వీరి కాపురం సజావుగా సాగిన అటుతర్వాత ఇంట్లో గొడవలు జరుగుతున్నట్లు తెలిపారు. భర్త వేధింపులు తదితర కారణాల వల్ల గత రాత్రి శుక్రవారం ప్రియాంక అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రియాంక కుటంభ సభ్యులు భర్త వేదింపులు అదనంగా వరకట్నం కోసం మా అల్లుడు అనిల్‌కుమార్ మా కూతురు ప్రియాంకను చంపినట్లు కుటుంభ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా మృతురాలి భర్త అనిల్‌కుమార్ ఆమె నే ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమితనం నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరిలించి అనంతరం శవాన్ని భందువులకు అప్పగించారు. మృతురాలి కుటంభ సభ్యుల పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. మా కూతురుని చంపిన భర్త అనిల్ కుమార్ పై అతని కుటుంభ సభ్యుల పై చట్ట రిత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని మృతురాలి కుటుంబీకులు వేడుకున్నారు.

## బోరు బావి మోటారును ప్రారంభించిన ఎమ్మెల్యే



బోరు బావి మోటారును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**కోహెడ, అగస్టు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ విశ్వకర్మ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం అవరణలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ శనివారం తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన బోరు బావికి మోటార్ బిగించి ప్రారంభించారు. బోరు బావి వేయించడంతో పాటు మోటార్ బిగించి ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు శ్రీ విశ్వకర్మలు కృతజ్ఞతలు తెలిపారు. బోరు బావి వేయించడంతో పాటు మోటార్ బిగించడానికి సహకరించిన సర్పంచ్ పెర్యాల నవ్యదేవేందర్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్, విశ్వబ్రాహ్మణ, నాయకులు శ్రీహరి, నాగరాజు, మహేందర్, శ్రీకాంత్, రాజేశ్వరావు, లక్ష్మణ్, నాగరాజు, లక్ష్మీనారాయణ, సదానందం, స్వామి, రవి, రాములు, రవి, లక్ష్మీనారాయణ, మల్లేశం, రమేష్, శ్రీనివాస్, శరత్‌కుమార్, సాయికిషోర్, కనకయ్యలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**-జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి**



దామరకుంట కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీతో ఆంక్షరెడ్డి

**మర్కుక్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని దామరకుంటలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. నూతన గ్రామ అధ్యక్షునిగా పత్తి నర్సింలు, ఉపాధ్యక్షునిగా బక్కల ప్రభు, యువజన గ్రామ అధ్యక్షునిగా బి.శ్యామ్, గ్రామ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా ఆనంద్, కార్యదర్శిగా విజయ్, గ్రామ బిసిసెల్ అధ్యక్షునిగా వనం ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా లింగ ప్రసాద్, కార్యదర్శులుగా నక్క రమేష్, పత్తి శంకర్, పరమేశ్‌చారి, నరేష్, ప్రధాన కార్యదర్శులుగా రాజబోయిన ఐలేని, పత్తి ఆంజనేయులులను ఏకగ్రీవంగా ఎన్నుకొని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలి చేతులమీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేందుకు ప్రతి కార్యకర్త గ్రామాల్లో పార్టీ కోసం పనిచేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు, మండల బిసిసెల్ అధ్యక్షుడు టి.బిక్షపతి పాల్గొన్నారు.

## పల్లె దవాఖానలతో ఎంతో మేలు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పల్లె దవాఖానలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మిర్జాపల్లి గ్రామ సర్పంచి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధి మిర్జాపల్లి గ్రామంలో రూ.20లక్షలతో పల్లె దవఖాన భవనానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతు బంధు మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ కృపావతీ, ఉప సర్పంచి భాగ్యలక్ష్మీ నాగరాజు, సుధాకర్‌నాయక్, సంగని సునిత, ర్యాల సిద్దిరాములు, నేరెళ్ల మధు, శ్రీకాంత్‌గౌడ్, రాజు, మల్లేశం తదితరులు పాల్గోన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారంపై సమీక్ష

### నెలాఖరులోగా బకాయిల చెల్లింపునకు హామీ
### పాల్గొన్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే,కలెక్టర్, ఎస్పి

**జహీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెండ్ చక్కర పరిశ్రమ యాజమాన్యంతో చెరుకు రైతులు, కార్మికులు పడుతున్న సమస్యలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కర్మాగారం యాజమాన్య ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ట్రైడెంట్ యాజమాన్యం, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్‌పి యం రమణకుమార్, జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ తదితరులతో కలిసి సుదీర్ఘ చర్చ నిర్వహించి సమస్యల పరిష్కారానికి మంత్రి హరీష్‌రావు పలు సూచనలు చేశారు. జులై 15లోపు రైతుల బకాయిలు చెల్లిస్తామని యాజమాన్యం హామి చేసినా మాటను నిలుపుకోకపోవడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 17వ తారీఖు నుంచి 31వ తేదీ లోపు రైతులకు అందాల్సిన బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించేలా చర్యల తీసుకుంటామని మంత్రికి యామజాన్యం హామి చేశారు. ఈ నెల చివరి వారంలో కర్మాగార ఉద్యోగుల బకాయిలు



చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి సమీక్షిస్తున్న ఆర్థిక మంత్రి హరీష్‌రావు

చెల్లిస్తామన్నారు. కర్మాగార యంత్రాల మరమ్మత్తులు చేసి ఉద్యోగులు విధుల్లోకి తీసుకుంటామని మంత్రికి బరోసా కల్పించారు. చెరుకు రైతులు, కర్మాగార ఉద్యోగులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, బకాయిలు చెల్లింపుతో పాటు కర్మాగారం సమయానుకూలంగా నడిచేలా చర్యలు తీసుకుంటామని, కార్మికుల జీతాలు అందేలా చూస్తామని మంత్రి హరీష్‌రావు చెరుకు రైతులకు హామి చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, అసిస్టెంట్ కేన్ కమీషనర్ రాజశేఖర్, లేబర్ శాఖ అధికారి, జహీరాబాద్ ఆర్‌డిఓ వెంకారెడ్డి, డిఎస్‌పి తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరగాలి

**-బండారు శ్రీకాంత్‌రావు, జశ్వంత్‌రెడ్డి**

**గజ్వేల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** గజ్వేల్‌లో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్యాయం చేస్తున్నారని పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, పిసిసి మెంబర్ మాదాడి జశ్వంత్‌రెడ్డిలు ఆరోపించారు. శనివారం సిఎల్‌పి నేత బట్టి విక్రమార్కను కలిసి నర్సారెడ్డి చేస్తున్న దుర్మార్గాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి చేస్తున్న అన్యాయాలపై పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్ళడం వల్ల కక్ష కట్టుకొని పార్టీ శ్రేణులపై తన అనుచరులతో రెండు రోజుల క్రితం దాడికి దిగినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో గాయపడ్డ తాము పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తర్వాత నర్సారెడ్డి వర్గం కూడా అక్రమంగా కేసు పెట్టడం జరిగిందని తెలిపారు. నర్సారెడ్డిని వెంటనే డిసిసి అధ్యక్ష పదవి నుండి సస్పెండ్ చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ్మలి శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, తీగుల్ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణరెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బునారి రాజు, నాయకులు దేవేందర్, నాగరాజు, భాను తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేస్తున్న గంగాపూర్ గ్రామస్తులు

## గ్రామాల అభివృద్ధికి నావంతు కృషి చేస్తా

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి**

**మర్కుక్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. మండలంలోని గంగాపూర్ గ్రామానికి హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని శనివారం గంగాపూర్ గ్రామస్తులు ఎమ్మెల్సీ యాదవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నూతన గ్రామపంచాయతీ ఏర్పడి ఐదు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు రేషన్ షాపు ఏర్పాటు చేయకపోవడంతో మూడు కిలోమీటర్ల మేర వెళ్ళి రేషన్ తీసుకోవాల్సిన దుస్థితి ఉందన్నారు. వృద్దులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్సీకి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామంలో హైమాక్స్ లైట్ల ఏర్పాటుకు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, పాండుసింగ్, నర్సింలు, దుర్గన్‌సింగ్, విజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు



గజ్వేల్‌లో ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరిస్తున్న జనార్థన్

**గజ్వేల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గజ్వేల్ పట్టణంలో శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్థన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి విముక్తి కోసం, దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే లక్ష్యంగా 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో గల బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజయ్, సాగర్, సన్నీ, నవీన్, జనిత్, శ్రావణ్, సిపిఐ నాయకుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట కోహెడ

### రూ.540 కోట్లతో అభివృద్ధికి చిరునామా
### అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాల విమర్శలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**కోహెడ, అగస్టు 12, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట కోహెడ మండలం అని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ అన్నారు. కోహెడ మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో శనివారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కోహెడ మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.540 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి కార్యకర్తలు పార్టీకి వెన్నంటి ఉంటు వస్తున్నారని తెలిపారు. కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి కొ ండంత అండ అన్నారు. అభివృది ,,, సంక్షేమంలో అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని తెలిపారు. అభివృద్ధి చూసి ఓర్వలేక అబద్దాలు సృష్టిస్తున్న ప్రతిపక్షాలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి కొండంత అండ అని కలిసి కట్టుగా పని చేద్దామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీని మరింత బలోపేతం చేయడానికి సైనికుల్లా పని చేయాలన్నారు. బిఆర్ఎస్ సర్కారు హయాంలో సిఎం కెసిఆర్ పేదలకు, రైతులకు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అదర్శంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం తెలంగాణకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రూ.2 వేల పెన్షన్ అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. షాదిముబారక్, కళ్యాణ లక్ష్మి లాంటి ఎన్నో పథకాలు దేశానికి అద ర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్‌కు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కొక్కుల కీర్తి, శ్యామల, శ్రీహరి, అవుల మహేందర్, పెర్యాల దేవేందర్‌రావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్‌తో చర్చించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



సునీల్ బన్సాల్‌ను సన్మానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

**మెదకన అర్బన్, ఆగస్టు12 ప్రభాతవార్త:** కామారెడ్డిలో శనివారం నిర్వహించిన పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పార్టీ స్థితిగతులు, మునుముందు నిర్వహించే కార్యక్రమాల గురించి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జి సునీల్ బన్సాల్‌తో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ చర్చించారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**పూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :**

ఈ నెల 13వతేదిన ఆదివారం (నేడు) పూడూరు మండల కాంగ్రె స్‌పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు, ఎన్కెపల్లి ఎంపిటిసి సురేం దర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల నరిధిలోని మన్నేగూడ జేకే ఫంక్షన్‌హాలులో ప్రారంభ మయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పరిగి మాజీ శాసన సభ్యులు, డిసిసి అధ్యక్షులు టి రామ్మోహన్‌రెడ్డి హాజరవుతారని వివరించారు. ఇట్టి సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల కు చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆలయాల అభివృద్ధికి దాతలు సహకారం అందించాలి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ యంనంపేట్‌లోని శ్రీ భూనీళ సమేత రంగనాయక స్వామి ఆలయంలో చైర్మన్ కొండల్ రెడ్డి తన స్వంత నిధులతో బోరు బావి తవ్వించారు. శనివారం ఆలయ ఆవరణలో గ్రామస్తుల కోరిక మేరకు బోరుబావి తవ్వించినట్లు చైర్మన్ తెలిపారు. వైస్ చైర్మన్ రెడ్యానా యక్, కౌన్సిలర్ నర్రీ ధనలక్ష్మి, ఎస్. రవీందర్, ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ.49వేల విరాళం



విరాళం అందజేస్తున్న వినయ్‌గౌడ్

**వర్గల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** వర్గల్ మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామానికి చెందిన భూమిగారి వినయ్‌గౌడ్ రూ.49వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం అందజేసిన వినయ్‌గౌడ్‌కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు గొలనుకొండ నర్సింలు, గొలకొండ శ్రీనివాస్, మల్లయ్య, శివ, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

**గజ్వేల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలోని ఐఓసి భవనం పక్కన గల మైదానంలో ఏజెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను శనివారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ కోట్ల రూపాయలను కేటాయిస్తుందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి రమేష్, ఎజెడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జుబేర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## హరితహారాన్ని పెంపొందించాలి

**శంషాబాద్ ఆగస్టు12,ప్రభాతవార్త :**

బస్తీలు గల్లీలో హరితహారాన్ని పెంపొందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులోని ప్రకాష్ నగర్ కాలనీలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరైన ఆమె వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్‌తో కలిసి మొక్కలు నాటారు. నాటిన మొక్కలను జాగ్రత్తగా చూసుకోవాలని అవి పెరిగి పెద్దగా అయ్యే వరకు బాధ్యత తీసుకోవాలని సూచిం చారు. మొక్కలు నాటే కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ బోగీశ్వ ర్లు, కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ,కోఆప్షన్ మెంబర్ రాజేంద్రప్రసాద్, స్థానిక నాయకులు మోహన్‌రెడ్డి, ఈశ్వరయ్య, సుదర్శన్, నాగరాజు, శ్రీనివాస్, సిద్దయ్య, రాధాకృష్ణ, భిక్షపతి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

**ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్**



గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్

**వెల్దుర్తి, ఆగస్టు12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తుల అభివృద్ధికి ముందడుగు వేస్తున్నారని ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని రామాయపల్లి గ్రామంలో గొల్ల కుర్మలకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్యాధికారి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ జిల్లా మొత్తంలో గొల్ల కుర్మలు 2500 డీడీలు కట్టడం జరిగిందని, అందులో అర్హులైన వారికి గొర్రెలను పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే వెల్దుర్తి మండలంలో 300 డీడీలు చెల్లించడం జరిగిందని, అందులో 28 మందికి గొర్రెలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేష్ గౌడ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కుర్మల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అర్హులైన వారికి గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, ఆరెగూడెం సర్పంచి శేఖర్, సిబ్బంది ఫజల్, గొల్ల కుర్మలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**చిన్నశంకరంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
మండల పరిధి ఖాజాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు ముచ్చర్ల రాములు, మహ్మద్ ఆరిఫ్‌లు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం పంపగా మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అక్బర్ బాదిత కుటుంబసభ్యులకు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, బాలయ్య, ఉప సర్పంచి, సత్తయ్య, స్వామి తదితరులు పాల్గోన్నారు.

## సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం

**తొగుట, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మగ్రికుంట-వర్ధరాజ్‌పల్లి మట్టి రోడ్డుకు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి నిధులు మంజూరు చేసి మోక్షం కలిగించారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మగ్రికుంట-వర్ధరాజ్‌పల్లికి 2 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం రూ.1.70 కోట్లు మంజూరు చేయడం పట్ల గ్రామ సర్పంచ్ చత్రి రాజమ్మ అధ్వర్యంలో శనివారం సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ మగ్రికుంట రోడ్డుతో పాటు బండారుపల్లి మెట్టు రోడ్డు నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వర్ధరాజ్‌పల్లిలో గ్రామ పంచాయతీ, ముదిరాజ్, రెడ్డి సంఘాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడంతో ఎంపి ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, తోయేటి ఎల్లం, నంట పరమేశ్వర్‌రెడ్డి, బైరయ్య, యాదిరెడ్డి, జనార్థన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్‌గౌడ్, సంతోష్, శ్రీనివాస్, కనకయ్య, లక్ష్మణ్, గంగారం, దేవయ్య, క్రాంతి, మైపాల్‌రెడ్డి, రాజు, రమేష్, మహేష్, పాపయ్య, నరసింహులు, శ్రీనివాస్, కమలాకర్, స్వామి, హరి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం


**BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGAREDDY REGION:: HYDERABAD.**

**Case no. 440/MSEFC/2020**

**Dispute Between:**
**M/s.Sri Balaji Maxmail Pvt Ltd,, D.No.1-8-515/1/2, Water Tank Lane, Vijayalakshmi Residency, Prakashnagar, Begumpet Hyderabad-16 CLAIMANT**
**Vs**
**M/s.Radha Enterprises, Mr. Balamolla Tukaram, Proprietor Opp. RTC Bus Stand, Zaheerabad. Ph: 9246344656 RESPONDENT**

**NOTICE**

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Arbitration as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex(IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District-Pin code-501510 on 19.08.2023 at 2.30 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

**// BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY**

